# కథ

డా.కొంతారి వాణీచలపతిరావు

# కుటుంబం

**ఆకాశం అంచులదాకా వెళ్లినా.. ఎప్పుడెప్పుడు తిరిగి తన ఇంటికి తిరిగిరావాలా అని తొందరపెట్టేదీ.. మనసును ఆరాటపెట్టేదీ.. అదే 'ఇల్లు' అంటే!-**

**మన ఇల్లు.. అది పూరిగుడిస అయినా.. పెంకుటిల్లు అయినా మనకు ప్రాణం.**

ఇల్లు అంటే మట్టి, వెదురుతోనో... ఇటుక, సిమెంట్‌తోనో కట్టిన కేవలం ఒక నిర్మాణం కాదు! ఇల్లంటే అమ్మ, నాన్న... బామ్మ, తాతయ్య... పిల్లలు, వాళ్ల పిల్లలు ఇలా అనేక బంధాలతో.. అనుబంధాలతో పెనవేసుకున్నది.. అది ఒక ప్రేమ నిలయం. అది ఒక శాంతి నికేతనం.. అది ఒక పవిత్ర దేవాలయం! అందుకే కాబోలు ఎవరి ఇంటి మీద అంత మమకారం! మా పిన్ని కూతురు జాహ్నవికి కూతురు పుట్టిందని తెలిసి చూసి వద్దామని హైద్రాబాద్ వెళ్లి రెండు రోజులు ఉండి తిరుగుప్రయాణం అయ్యాను.

వెళ్లినప్పటి నుంచీ ఇంటిమీదే ధ్యాస.. ఇంటికి దూరమైన మరుక్షణం నుంచే విలువైనదాన్ని ఏదో కోల్పోయినట్లు ఒకటే దిగులు! అక్కడికి వెళ్లాక కూడా నేను మా ఇల్లు ఎలా ఉందో.. వదిలేసి వచ్చి అప్పుడే రెండు రోజులయింది.. నేను ఉంటే పొద్దున్నే వాకిలి ఊడ్వడం.. ముగ్గేయడం.. ఇల్లు శుభ్రం చేసుకోవటం వంటి పనులన్నీ ఏ వేళకు అవి ఠంచన్‌గా అయిపోతాయి. ఇప్పుడు పనమ్మాయి మీదా, పిల్లల మీదా వదిలేసి వచ్చాను.." అంటూ ఇలా మాట్లాడుతుంటే "ఇంటి మీద మరీ అంతగా దిగులుపడుతున్నావేంటి అక్కా! మీ ఇల్లు ఎక్కడికీ పోదు.. ఏమీ అయిపోదులే!" అంటూ జాహ్నవి ఆట పట్టించడం మొదలుపెట్టింది.

జాహ్నవి వాళ్ల ఇల్లు మంచి లొకాలిటీలో ఉన్న ఓ సూపర్ డీలక్స్ ఫ్లాట్.. ఆధునికమైన అన్ని హంగులతో.. ధగధగా మెరిసే పాలిష్డ్ ఫ్లోరింగ్‌తో, మోడలర్ కిచెన్, అందమైన కప్‌బోర్డ్స్‌తో ఐశ్వర్యం ఉట్టిపడుతూ చాలా మోడ్రన్‌గా ఉంటుంది. విశాలమైన ఆ బాత్‌రూమ్సే ఓ సినిమా సెట్టింగ్‌లా కళ్లు చెదిరేలా ఉంటాయి. ఏ వస్తువు ఎక్కడ పెట్టాలో అక్కడే పెట్టడం.. ప్రతిదానికీ ముందుగానే ప్లాన్ చేసుకుని కట్టించుకున్నట్టు చక్కగా సరిపడటంతో చేయి తిరిగిన చిత్రకారుడు వేసిన అందమైన పెయింటింగ్‌లా ఉంటుంది ఆ ఇల్లు.

జాహ్నవి భర్త శేఖర్ ఓ మల్టీ నేషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. కంపెనీకి ఎసెట్ లాంటివాడు కావటం... అప్పటికే తనకంటూ ఒక ప్రత్యేకతను, పొజిషన్‌ను సంపాదించుకున్నవాడవ్వటం వల్ల సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన సంక్షోభం ఆయన దరిదాపులకు కూడా రాలేదు.

మంచి మనిషి! మర్యాద, మన్నన తెలిసినవాడు! అహంకారం, బిగుసుకుపోయేతనం ఏమాత్రం లేనివాడు. చాలా ఫ్రీగా.. ఆప్యాయంగా మాట్లాడతాడు.

"మీరు మా ఇంటికి రావడం చాలా ఆనందంగా ఉంది. అన్నయ్యగారు కూడా వస్తే ఇంకా బాగుండేది...!" అన్నాడు నేను అక్కడికి వెళ్లగానే.

"ఆయన ఇల్లు వదిలి ఎక్కడికీ కదలరు.. నేనూ అంతేననుకోండి.. మీ పెళ్లి అయిన దగ్గరి నుంచీ ఎప్పుడూ రాలేదు... పాప పుట్టాక అయినా రాకుంటే బాగుండదని నాకే అనిపించి బయలుదేరాను..!" అన్నాను నేను పాపను వళ్లోకి తీసుకుంటూ.

"మీ ఇల్లు బాగుందండీ!" అని నేను ఆయనతో అంటూంటే "..ఇది ఆయన ఇల్లు కాదు.. నా ఇల్లు! నా పేరు మీద ఉంది.. చెప్పినమాట వినకుంటే నేను ఎప్పుడయినా ఆయన్ని ఇంట్లోనించి వెళ్లగొట్టవచ్చు.. ఆ హక్కు నాకు ఉంది!" అంది జాహ్నవి తమాషాగా.

జాహ్నవికి పురుడు పోయటానికి వచ్చిన శకుంతల పిన్ని వెంటనే "అవేం మాటలే?!" అంది మనవరాలి వంటికి జాన్సన్ బేబీ ఆయిల్ పట్టిస్తూ.

"పిన్ని.. 'పతియే ప్రత్యక్ష దైవం' అనుకునే కాలం నుంచి వచ్చిన మనిషి. తన ముందు అలాంటి మాటలు మాట్లాడావంటే చీవాట్లు పెడుతుంది!" అన్నాను నేను తమాషాగా.

పిన్నిని చూస్తుంటే.. అచ్చం మా అమ్మను చూసినట్లే ఉంటుంది. అదే ముక్కు.. అవే కళ్లు.. అదే పోలిక!

పిన్నికీ నేనంటే బోలెడు అభిమానం! ఇంట్లోకి అడుగు పెట్టగానే నన్ను ఆప్యాయంగా దగ్గరికి తీసుకుని "ఎన్నాళ్లయిందే నిన్ను చూసి.." అని, "నేను అక్కయ్యను చూడకే సంవత్సరం అయింది!" అంది అమ్మను ఉద్దేశించి.

"ఆ కాలం వాళ్లమధ్య ఉన్న ఆప్యాయతలు, ప్రేమలే వేరు!" అనుకున్నాను అబ్బురంగా.

జాహ్నవి ఇల్లు బాగుంది.. వాళ్ల కుటుంబం బాగుంది! అక్కడ నాకు దొరికిన ఆదరణ, మర్యాద బాగుంది! అయినా నా మనసు మా ఇంటి మీదికి గుంజటం మానలేదు.

ఈ రోజు.. తెల్లవారుఝామునే బయలుదేరి.. వచ్చి ఇలా రైల్వే కంపార్ట్‌మెంట్‌లో నా సీటులో నేను కూర్చుంటేగానీ మనసు నెమ్మదించలేదు.

జాహ్నవి భర్త శేఖర్ తన కారులో నన్ను సికింద్రాబాద్ స్టేషన్‌కు తీసుకొచ్చి.. ట్రైన్ ఎక్కించి మరీ వెళ్లాడు.

జాహ్నవి... "మళ్లీ ఎప్పుడొస్తావు అక్కా?" అంటూ పసుపు కుంకుమలిచ్చి ఉప్పాడ జరీ చీర పెట్టింది. శకుంతల పిన్ని పాదాలకు వంగి దండం పెడితే... "ఏమన్నా కొనుక్కో అమ్మా!" అంటూ రవికలో దాచుకున్న చిన్న ముఖమల్ పర్సులో నుంచి ఐదువందల రూపాయల నోటు తీసి నా చేతిలో పెట్టింది.

ఆ ప్రేమ నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది.

ట్రైన్ కదిలి ముందుకెళుతుంటే.. బయటి నుంచి వస్తున్న చల్లటి గాలి ఎంతో హాయిగా అనిపించింది. మనసంతా మధురమైన ఆలోచనతో నిండిపోయింది.

"మనిషికీ.. మనిషికీ మధ్య ఉండే ప్రేమబంధం ఎంత మధురమైనది. ఎంత మహత్తరమైనది! కుటుంబ సభ్యుల మధ్య ఉండే అనుబంధానికి సాటి వచ్చేది ఈ ప్రపంచంలో మరేదీ లేదేమో!

అవతార పురుషుడైనా ఓ అమ్మకు కొడుకే!

ఎంతటి విశాల సామ్రాజ్యాన్ని పరిపాలించే చక్రవర్తి అయినా భార్య ప్రేమకు దాసుడే!


రైలు మా ఊరి ప్లాట్‌ఫాం మీద ఆగగానే కిటికీలో నుంచి చిరునవ్వుతో దర్శనమిచ్చిన మావారు కనిపించ

గానే అప్పటివరకూ నాలో కదలాడిన ఊహలు అక్షరసత్యాలుగా నా కళ్ల ముందు నిలిచినట్లయింది.

* * *

గేటు తీసుకుని లోపలికి వస్తుంటే పొదరిల్లు లాంటి ముచ్చటైన మా పెంకుటిల్లు కనిపించి నాకు ప్రాణం లేచి వచ్చినట్లయింది. ఆత్రంగా ఇల్లంతా తిరిగి చూసుకుని.. పెరట్లోని చెట్లను, తీగలను, ఇంటి వెనకున్న కోటలో కొలువైన తులసమ్మను పలకరించి.. కొష్టంలోని ఆవును, దూడను ఆప్యాయంగా నిమురుతుంటే చూసి మావారు చిరునవ్వుతో “రెండు రోజులకే ఇంటి మీద దిగులు పెట్టుకున్నావా?” అన్నారు.

రెండు రోజులు ఇంటి పనులన్నీ చేసి చేసి అలసిపోయినట్లున్న మా పెద్దమ్మాయి నీరజకు నన్ను చూడగానే ప్రాణం లేచి వచ్చినట్లయి.. ముఖంలో ఆనందం వెల్లివిరిసింది.



చిన్నమ్మాయి వనజ నన్ను చూడగానే వచ్చి అమాంతం మీద పడి పోయి.. “నువ్వు లేకుంటే మన ఇల్లు అస్సలు బాగోలేదమ్మా.. ఇంకెప్పుడూ ఎక్కడికీ వెళ్లకేం..?” అంది.

“అమ్మాయ్.. వచ్చావా?” అంటూ పూజ గదిలో నుంచి తొంగి చూసిన మా అత్తగారి కళ్లలో నా రాక తాలూకు ఆనందం తొణికిసలాడింది.

“నాకు అందరూ కావాలి.. అందరికీ నేను కావాలి!” ఎంత బాగుంది ఈ భావన! అనిపించింది. మనసు అలా ఆనందంగా ఉన్న సమయంలో కొన్నివేల మైళ్ల దూరంలో ఉన్న మా అబ్బాయి ప్రతాప్ గుర్తుకు వచ్చి మనసంతా అదోలా అయిపోయింది.

“వద్దు.. వద్దు” అంటున్నా వినకుండా పై చదువుల కోసమని మావారే వాడ్ని అమెరికా పంపించారు. తన స్నేహితుల పిల్లలందరూ ఇంటికొక్కరయినా అమెరికాలో ఉంటున్నారట! “మనమే ఇంకా వెనుకబడి ఉన్నాం.. కాలంతో పాటు మనమూ మారాలి” అంటూ వాడు “నేను వెళ్లనంటున్నా” వినకుండా బలవంతాన పంపించారు ఈమధ్యనే.

“ఎలా ఉన్నాడో పిచ్చి వెధవ!” అనుకుంటూ ఉండగా “అమ్మా! అన్నయ్య లెటర్ రాశాడు!” అంటూ నీరజ ఉత్తరం తీసుకొచ్చి ఇచ్చింది. ఆనందం, ఉద్వేగం ఒక్కసారిగా మనసును చుట్టేయగా ఆత్రంగా కవరు విప్పాను.

“అమ్మా! ఎలా ఉన్నావ్? నేను మాత్రం ఇక్కడ అస్సలు ఉండలేకపోతున్నాను. మన దేశం, మన ఊరు, మన ఇల్లు, నువ్వు మాటిమాటికీ గుర్తుకొచ్చి “ఎప్పుడు అక్కడికి వచ్చేద్దామా” అని అనిపిస్తోంది. చెల్లాయిలతో అక్కడ ఉన్నప్పుడు గిల్లికజ్జాలు పెట్టుకునేవాడ్ని.. ఈసారి వచ్చినప్పుడు మాత్రం అలా చెయ్యను. వాళ్లు ఏది కావాలంటే అది.. వెంటనే అడగ్గానే ఇచ్చేస్తాను. పడుకుందామని కళ్లు మూసుకుంటే నీరజ, వనజే నా కళ్ల ముందు మెదులుతున్నారు. నాన్న ఎలా ఉన్నారు? ఆయన మాటను ఎదిరించలేక.. ఆయన నామీద పెట్టుకున్న ఆశను కాదనలేక ఇంత దూరం వచ్చానుగానీ మనిషిని ఇక్కడ ఉన్నా నా మనసంతా అక్కడే ఉందమ్మా! బామ్మ ఎలా ఉంది? మన ఇల్లు.. ప్రతి గదీ.. ప్రతి మూలా.. ప్రతి అలమారా నా కళ్ల ముందు పదే పదే కనిపిస్తూ ‘రా రమ్మని’ నన్ను పిలుస్తున్నట్లుగా అనిపిస్తుంది.

కనకాంబరాలతో పెరడంతా కళకళలాడిపోతున్నదా! బామ్మ పూజకు ఇప్పుడు పూలు ఎవరు కోసి ఇస్తున్నారు? మన బుజ్జి కోడెదూడ ఇంకా అలా ఇంటిముందు పరుగులు పెడుతూనే ఉందా? మన ఇంటి గడ్డపెరుగు, కమ్మని నెయ్యి, నోరూరించే నీ చేతి కమ్మని వంటా తిని ఎన్నాళ్లయిందో..? ఇక్కడ ఏమీ తినబుద్ధి కావటం లేదు. నాన్నకు నువ్వయినా చెప్పమ్మా.. అక్కడికి తిరిగి రావటానికి నాకు పర్మిషన్ ఇవ్వమని..! అక్కడ కూడా ఇంతకన్నా బాగా చదువుకుని పెద్ద ఉద్యోగమే సంపాదించుకుంటాను.. ప్రామిస్!..” అక్కడివరకూ చదివేసరికి ఇక దుఃఖం ఆగలేదు నాకు. “అబ్బాయి రాసిన లెటర్ చదువుతున్నావా?” అన్నారు ఆ సమయంలో అక్కడకి వచ్చిన మావారు. ఆయన వంక తలెత్తి చూస్తే ఆ కళ్లల్లో కూడా కన్నీటి పొర తళుక్కుమంటూ నా కంట పడింది.

నిండు కుటుంబంలో ఒక సభ్యుడు దూరమయితే.. ఆ బాధ ఎలా ఉంటుందో ఇప్పుడిప్పుడే ఆయనకూ అనుభవమవుతున్నట్లుంది. అందుకే కళ్లల్లో ఆ తడి! నా చూపులు మళ్లీ అక్షరాల మీద వాలిపోయాయి.

“అమ్మా! నువ్వు, నాన్న, నేను, చెల్లాయిలు, బామ్మ నిజంగా మనది స్వీట్ హోమ్ కదూ! ఇక్కడలా అందరూ కలిసిమెలిసి ఉండే ఫ్యామిలీసే కనిపించవు. ఎవరి దారి వారిదే అన్నట్టు ఉంటారు. “అలా ఉంటే ఏం బాగుంటుంది?” అనిపిస్తుంది నాకు. ఎంతయినా

మన దేశం కుటుంబ సంస్కృతిలో గొప్పది కదమ్మా!

డబ్బుతో ఏదయినా కొనుక్కోగలమేమోగానీ.. ప్రేమను.. కుటుంబ జీవితాన్ని మాత్రం కాదుకదా! "పెద్ద ఆరిందాలా ఏదేదో రాస్తున్నాడు వీడు" అనుకుంటున్నావు కదూ? "ఇక్కడికి వచ్చినప్పటి నుంచీ నాకు ఆలోచనలు ఎక్కువయ్యాయి.. ఎంతో దిగులు నన్ను వేధిస్తోంది. అక్కడ ఉన్నప్పుడు ఏ చీకూచింతా లేకుండా.. హాయిగా తిని, కంటి నిండా నిద్రపోయేవాడిని 'నా' అనేవాళ్లు ఎవరూ దగ్గరలేని ఒంటరితనం మనసుని ఆవహిస్తే ఎవరికయినా నాలాగా ఉంటుందేమో.. చాలా రాత్రయింది.. ఇంక ఉంటానమ్మా! నిన్నే తలుచుకుంటూ పడుకుంటాను..!

-ప్రేమతో,

ప్రతాప్.

ఉత్తరం ఆసాంతం చదివి "నాన్నా!" అంటూ దాన్ని నా గుండెలకు హత్తుకున్నాను. ఆ ఉత్తరం చూస్తుంటే వాడే వచ్చి ఎదురుగా నిల్చున్నట్టుంది. అందులోని మాటలు వాడే స్వయంగా నాతో అంటున్నట్టుగా ఉంది. ఆ సమయంలో వద్దంటున్నా వినకుండా నా కొడుకు ప్రతాప్‌ను ఈ కుటుంబానికి దూరంగా పంపించిన మా వారి మీద నాకు చాలా కోపం వచ్చింది.

* * *

సాయంత్రం కూరల మార్కెట్‌కు వెళితే అక్కడ అనుకోకుండా జయంతి కనిపించింది.. దాని పక్కన ఐదేళ్ల దాని కొడుకు ఉన్నాడు.

"జయంతీ! నువ్వా! ఎన్నాళ్లయింది నిన్ను చూసి!.. ఎలా ఉన్నావు?" అన్నాను ఆనందోద్వేగాలతో ఆప్యాయంగా తన చెయ్యి నా చేతిలోకి తీసుకుంటూ.

"ఇదిగో.. ఇలా ఉన్నాను" అంది నిర్లిప్తంగా.. అదోలా నవ్వుతూ. అప్పుడనిపించింది నాకు.. నేను అలా అడగకుండా ఉండాల్సింది అని! మా పెళ్లయి కొత్తగా నేను ఈ ఊరు వచ్చినపుడు.. రామాపురం వీధిలో ఓ ఇంట్లో అద్దెకుండేవాళ్లం. మా ఇంటి ఓనరు రాజగోపాల్‌గారి అమ్మాయి జయంతి. అప్పుడు తన వయస్సు పది, పన్నెండు సంవత్సరాలు ఉండేది. స్కూలుకు వెళ్లి రాగానే మా ఇంటికి పరుగెత్తుకొని వచ్చేది. శలవు రోజుల్లో ఎక్కువ భాగం మా ఇంట్లోనే.. నాతోనే గడిపేది.

"అక్కా..అక్కా!" అంటూ నా వెంట వెంట తిరుగుతూ నా దగ్గర కుట్లూ, అల్లికలు నేర్చుకునేది.. పుస్తకాలు మా ఇంటికే తెచ్చుకుని కూర్చుని హోంవర్క్ చేసుకునేది. డౌట్స్ అన్నీ నాతో క్లియర్ చేయించుకుని మా వారు ఆఫీసు నుంచి వచ్చే టైముకు ఇంటికెళ్లిపోయేది. నాకూ కొత్త ఊరూ.. కొత్త పరిసరాలూ, కొత్త మనుషులు కావడంతో ఆ అమ్మాయితో బాగానే టైమ్ పాస్ అయ్యేది. నాలుగు సంవత్సరాలు ఆ ఇంట్లో ఉంటే.. స్వంత ఇల్లు కట్టుకుని మేము దూరంగా వచ్చేసినా జయంతి పెళ్లికి నేనూ, మా వారూ వెళ్లాం.. చిన్నతనంలోనే పెళ్లి చేశారు ఆ అమ్మాయికి మంచి సంబంధం వచ్చిందని! పెళ్లయిన సంవత్సరం లోపే జయంతి ప్రెగ్నెంట్ అయి బాబు పుట్టాడు. అప్పుడు వెళ్లి చూసి వచ్చాను. ఆ తరువాత కొద్ది రోజులకే జయంతి భర్త మోటార్ బైక్ యాక్సిడెంట్‌లో పోయాడని తెలిసి చాలా బాధపడ్డాను. ఇద్దరం వెళ్లి జయంతిని.. వాళ్ల అమ్మా నాన్నలను పలకరించి వచ్చాం. ఆ తరువాత మళ్లీ ఇదే తనను కలవటం! అందుకు చాలా గిల్టీ ఫీల్ అయి.. "మళ్లీ కలుద్దామంటే కుదరనే లేదు... సారీ!" అన్నాను.

"ఫరవాలేదులే..! అక్కా! మా ఇల్లు ఈ పక్కనే.. రారాదూ! కాసేపు మాట్లాడుకుందాం!" అంది. మారు మాట్లాడకుండా తన వెంట నడిచాను. జయంతి తల్లీ తండ్రీ చనిపోయాక కొడుకుతో వేరే ఉంటోందని తెలిసింది.

రెండు గదుల చిన్న పోర్షన్ అది.

గుమ్మంలోకి అడుగు పెట్టగానే గోడకి తగిలించి ఉన్న వాళ్ల ఆయన ఫోటో కనిపించింది.

నాకు కూర్చోమని కుర్చీవేసి వాళ్ల అబ్బాయిని "ఆడుకో..!" మని బయటకి పంపించింది. చల్లటి మంచినీళ్లు ఇచ్చి.. ప్లేట్లో స్నాక్స్ తెచ్చి నా ముందు కూర్చుంది. "పెళ్లి కాకముందు.. మీ ఇంట్లో నేను గడిపిన ఆ రోజులు గుర్తుకు వస్తే "ఎంత బాగుండేది అప్పుడు!" అనిపిస్తుంది అక్కా! ఇప్పుడేమిటో రోజులు భారంగా గడుస్తున్నాయి.. లైఫ్ అంటే విసుగు వచ్చేస్తోంది.. ఏదో మా వాడి కోసం రోజులు ఈడుస్తున్నాను..!" అంది దిగులుగా.

ఆ మాటలు నాలో జాలికి బదులు ఎందుకో అకస్మాత్తుగా కోపం తెప్పించాయి. ఆ కోపంలో మాటలు కూడా ఫోర్స్‌గా గొంతులో నుంచి దూసుకొచ్చాయి.

"ఇప్పుడు నీ వయసు ఎంత జయంతీ..? పట్టుమని పాతికేళ్లు కూడా ఉండవుకదూ.. పెళ్లయిన రెండు సంవత్సరాలకే దురదృష్టవశాత్తు భర్తను కోల్పోయావు. ఆ దుర్ఘటననే తలుచుకుంటూ.. ఒంటరిగా ఇలా కాలం వెళ్లదీస్తుంటే చావాలని అనిపించక బతుకుమీద ప్రేమ పుట్టుకొస్తుందా? నీకు కొడుకు లేకుంటే బహూశ అంత పనీ చేసి ఉండేదానివేమో? ఆలోచిస్తుంటే.. నువ్వు చాలా ఫూలిష్‌గా బిహేవ్ చేస్తున్నావేమో అనిపి



# బుల్లితెరపై ప్రియాంక

బాలీవుడ్‌లో తనదైన ఇమేజ్‌తో రాణిస్తున్న ప్రియాంకా చోప్రా ఇప్పుడు బుల్లితెరపైకి కూడా వస్తోంది. 'కలర్స్' చానల్ గతంలో అక్షయ్ కుమార్ హోస్ట్‌గా తీసిన 'ఖత్రోంకా ఖిలాడీ' కార్యక్రమాన్ని ఈసారి 13మంది క్రికెటర్లతో రూపొందిస్తున్నారట. దీనికి హోస్ట్‌గా ప్రియాంకా చోప్రాని ఎంపిక చేశారు నిర్వాహకులు. గతంలోని కార్యక్రమంలో 13మంది అమ్మాయిల మధ్య హోస్ట్ ఒక్కడే మగవాడు (అక్షయ్‌కుమార్) అయితే ఈసారి 13మంది పురుషులతో లేడీ హోస్ట్‌గా ప్రియాంక బాగా రాణించగలుగుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు చానల్‌వాళ్లు.

స్తోంది...!" అన్నాను నేను విసురుగా.

"నేనేం చేశానక్కా?" బేలగా ప్రశ్నించింది జయంతి.

"చెయ్యవలసింది ఏదీ చెయ్యటం లేదనే నేననేది! ఈ కాలం పిల్లలా ఆలోచించు. నీకొక తోడు.. నీ కొడుక్కి ఒక తండ్రి చాలా అవసరం. రాబోయే నీ సుదీర్ఘ జీవిత యానంలో..! నువ్వు మళ్లీ పెళ్లెందుకు చేసుకోకూడదు..?"

"పెళ్లా?! నాకా?! ఓ పిల్లాడికి తల్లినై ఉండి..!?"

"వివాహ వ్యవస్థ ఉన్నది భద్రతను, సామాజిక గౌరవాన్ని, శాంతి సుఖాలను కలిగించటానికి కూడా! నీ కొడుకు... తన స్నేహితులు వాళ్ల తండ్రితో ఆడుకుంటున్నప్పుడూ.. స్కూటర్ మీద స్కూల్లో దింపటానికి వచ్చినప్పుడూ చూసి "నాకూ నాన్న ఉంటే బాగుండేది" అని ఈపాటికి ఎన్నిసార్లు అనుకుని ఉంటాడో ఎప్పుడయినా ఆలోచించావా జయంతీ నువ్వు? చనిపోయిన తండ్రిని వాడికి ఎలాగూ తెచ్చి ఇవ్వలేవు... నువ్వు మళ్లీ పెళ్లి చేసుకుని... ఓ కుటుంబాన్ని ఏర్పర్చుకుని.. నీ శిథిల జీవితాన్ని నువ్వు పునరుద్ధరించుకోవటమే గాక వాడి జీవితంలోని లోటునూ తీరిస్తే ఎంత ఆనందంగా, ఆరోగ్యంగా పెరుగుతాడు!" అంటూ ఆరాటంతో నేను చెబుతుంటే జయంతి ఖంగారుగా, భయంగా "అది పాపం కాదా అక్కా! సమాజం నన్ను వేలెత్తి చూపదా? ఆ వచ్చే కొత్త వ్యక్తి బాబును మనస్ఫూర్తిగా స్వీకరిస్తాడని ఎలా నమ్మమంటావ్?" అంది అనేక సందేహాలు మనసును పట్టి పీడిస్తుండగా.

"సమాజం నువ్వనుకున్నట్టు ఇంకా అలాగే లేదు జయంతీ! చాలా మారింది. ఇప్పుడు మంచి మనుషులకు ఈ లోకం గొడ్డుపోలేదు. ఆ పాతకాలపు ఆలోచనల నుంచీ.. సమాజ భయం నుంచీ వెంటనే నువ్వు బయటకు వచ్చేయ్! చెదరిన నీ జీవితాన్ని నువ్వే తీర్చిదిద్దుకో! నువ్వు భయపడి కొత్త జీవితానికి దూరంగా పారిపోతే నష్టం నీకు.. నీ కొడుక్కే! నిన్నేమీ ఇరవై యేళ్ల బాలకుమారుడ్ని పెళ్లాడమనటం లేదు. నీలాగే జీవితంలో నష్టపోయి ఒంటరిగా బతుకుతున్న మగవాళ్లు ఈ సమాజంలో ఇంకా చాలామంది ఉంటారు. నీ నిర్ణయం మరో మోడువారిన జీవితాన్ని నిలబెట్టబోతున్నదన్న విషయం నీకూ సంతృప్తినే ఇస్తుంది కదా!" అన్నాను.

జయంతి నమ్మశక్యం గానట్లుగా నా వంక చూసింది.

"అక్కా! ఇలా ఈ ఐదేళ్లలో నేనెప్పుడూ ఆలోచించలేదు. 'నా ఖర్మ ఇక ఇంతే!' అన్న నిరాశా నిస్పృహలకే అలవాటు పడిపోయాను. ఈరోజు నువ్విలా మాట్లాడుతుంటే నాకు ఆశ్చర్యం, భయం కూడా కలుగుతున్నాయి."

జయంతి కళ్లల్లో కొత్త వెలుగు కనిపించింది ఆ క్షణంలో. ఆమె తీవ్రంగా ఆలోచించి.. అప్పుడే ఏదో నిశ్చయానికి వచ్చినట్లు కాంతులీనుతున్న ఆమె ముఖం చెప్పక చెప్పింది.

"నువ్వు ఏదేదో చెబుతున్నావుగానీ.. ఈ పరిస్థితిలో నన్నెవరు పెళ్లి చేసుకుంటారక్కా?" అంది.

"నాకెందుకు పెళ్లి?" అనకుండా "నన్నెవరు చేసుకుంటారు?" అని జయంతి అనడంతో నాలో ఉత్సాహం ఉవ్వెత్తున లేచింది. మెదడు అక్కడికక్కడే చురుకుగా పనిచేయటంతో వెంటనే మా శకుంతల పిన్ని కొడుకు భరద్వాజ నా కళ్ల ముందు నిలిచాడు. వాడు పెళ్లయిన మూడేళ్లకు.. ఒక కూతురు పుట్టాక భార్యకూ, తనకూ సరిపడక విడాకులు తీసుకున్నాడు. ఆధునిక భావాలను, విపరీత పోకడలను పుణికిపుచ్చుకున్న ఆ అమ్మాయి సంప్రదాయబద్ధమైన మా పిన్ని కుటుంబంలో ఇమడలేక డైవర్స్ తీసుకుని.. 'పిల్ల తన కెరీర్‌కు ప్రతిబంధకమని'... తనను కూడా వదిలేసి వెళ్లిపోయింది. భరద్వాజ బుద్ధిమంతుడు.. తన మాట కాదనడు.. జయంతి విషయం చెప్పి పెళ్లికి ఒప్పుకునేలా తను చేయగలిగితే.. ఒక నిండు కుటుంబానికి రూపకల్పన చేసినట్టవదూ!" అన్న ఆలోచన రాగానే ఆనందంతో నా మనసు ఎగిరి గంతేసింది.

"జయంతీ! ఉచిత సలహా ఇచ్చి వెళ్లిపోవటం కాదు.. నీ పెళ్లి నేను దగ్గరుండి జరిపిస్తాను. ఆ తరువాత నిన్ను సకుటుంబ సహితంగా మా ఇంటికి ఆహ్వానిస్తాను! సరేనా! వస్తాను!" అంటూ బయలుదేరాను ఎంతో సంతృప్తితో.

☆





అదృష్టం, ఐశ్వర్యం, అభివృద్ధి, కీర్తిప్రతిష్టలు, గౌరవాలను అనుగ్రహించే

**నేపాల్ రుద్రాక్షలు - అఖండ దైవిక వస్తువులు**



1 నుండి 14 ముఖాల రుద్రాక్షలు



ప్రపంచంలోనే అరుదైన నేపాల్ రుద్రాక్షలు ఏకముఖి నుండి 21 ముఖముల వరకు ప్రదర్శన మరియు అమ్మకం

● భారతదేశమంతట 120కి పైగా పట్టణాలలో రుద్రాక్ష ప్రదర్శనలు నిర్వహించి, వేలాదిమంది మన్ననలను పొందిన సంస్థ. ● మీ జాతకచక్రాన్ని పరిశీలించి, దశ, అంతర్దశ, లగ్నాలను అనుసరించి ఏ రుద్రాక్షలను, రత్నాలను ధరించాలో నిపుణులచే ఉచితంగా సూచించబడును. ● మీ వద్దనున్న రుద్రాక్షలను ఉచితంగా పరీక్షింపబడును, నకిలీ రుద్రాక్షలను ఏ విధంగా గుర్తించాలో తెలుపబడును. ● అన్ని రుద్రాక్షలకు గ్యారెంటీ సర్టిఫికేట్ ఇవ్వబడును.

తెలుగులో పూర్తి జాతకం రూ. 290/- లకే | **ప్రత్యేక తగ్గింపు ధరలు** | స్వచ్ఛమైన జాతి రత్నాలు కూడా లభించును

● సాక్షాత్తు పరమశివుని స్వరూపమైన "ఏకముఖి" రుద్రాక్ష, నవకంఠ మాల, నవరత్నమాల రూ. 1,490/- ● ధనాభివృద్ధికి "లక్ష్మీమాల" రూ. 950/- ● ఆరోగ్యవృద్ధికి "అరోగ్యమాల" రూ. 950/- ● వృత్తి మరియు వ్యాపారాభివృద్ధికి "లక్ష్మీగణేష్ మాల" రూ. 990/- ● విద్యాప్రాప్తికి సరస్వతి మాల రూ. 490/- ● కార్యసిద్ధికి గణేష్ రుద్రాక్ష రూ. 490/- ● గృహవాస్తు దోషాలకు "స్పటికశ్రీయంత్రం" రూ. 490/- ● రుణబాధల విముక్తికి "పగడగణపతి" రూ. 490/- ● నరదిష్టికి "శ్వేతార్కగణపతి" రూ. 290/- ● శనిదోషనివారణకు "పాదరస శివలింగం" రూ. 250/-



పైన తెలిపిన అన్ని వస్తువులు పోస్టల్ వి.పి.పి. ద్వారా కూడా పంపబడును. ఈ పేపర్ కటింగ్ తెచ్చిన వారికి ద్విముఖి రుద్రాక్ష ఉచితం

**ఇండియా నేపాల్ రుద్రాక్ష & అఖండ దైవిక వస్తువుల ఎంపోరియం**

స్థాపితం 2005

షాప్ నెం. జి-22, హార్డీ కాంప్లెక్స్, చర్మాస్ ఎదురుగా, ఎం.జి. రోడ్, సికింద్రాబాద్-03. Sunday also Open

ఫోన్: 040-27898376, 9346907853 | All Credit Cards Accepted

ADVT